సాక్షి
పశ్చిమగోదావరి
గురువారం । 12 । అక్టోబర్ । 2023



శిశువుల పాలిట సంజీవని

అనారోగ్యంతో పుట్టిన శిశువుల పాలిట సంజీవనిలా అడ్వాన్స్‌డ్ నియోనేటల్ అంబులెన్స్ నిలుస్తుంది. పశ్చిమలో 4 వేల పసికందుల్ని సురక్షితంగా ఆస్పత్రులకు చేర్చింది. 8లో



రైళ్లలో చోరీ.. దొంగ అరెస్టు

రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న దొంగను రైల్వే పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి రూ.6.72 లక్షల విలువైన 112 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 8లో



ఆర్టీసీ డ్రైవర్ దుర్మరణం

పూళ్ల వద్ద 108 అంబులెన్స్ వాహనాన్ని బైక్ ఢీకొన్న ఘటనలో ఆర్టీసీ డ్రైవర్ మృతిచెందాడు. నిడదవోలు మండలం పురుషోత్తమపల్లికి చెందిన అమర్నాథ్ ప్రాణాలు కోల్పోయాడు. 8లో

న్యూస్‌రీల్

ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి స్థల పరిశీలన



మ్యాపులను పరిశీలిస్తున్న ఆర్కిటెక్ట్ బృందం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని రాష్ట్ర ఆర్కిటెక్చర్ బృందం బుధవారం పరిశీలించింది. పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ స్థలానికి సంబంధించిన మ్యాపులను రాష్ట్ర ఆర్కిటెక్చర్ బృందం జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ జిల్లా కలెక్టరేట్ నిర్మాణాలకు డిజైన్లు సిద్ధం చేశామని వారు తెలిపారు. త్వరలో సాయిల్ టెస్ట్ చేసి నిర్మాణాలకు ప్రతిపాదిస్తామని చెప్పారు. కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో దాసిరాజు, జిల్లా ఆర్‌అండ్‌బీ అధికారి బి.లోకేశ్వరరావు, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా తయారీకి అనుమతుల్లేవు



తణుకు తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఆర్డీవో చిన్నయ్య

తణుకు టౌన్: దీపావళి బాణసంచా తయారీకి సంబంధించి జిల్లాలో ఎవరికీ అనుమతులు లేవని తాడేపల్లిగూడెం ఆర్డీవో కే చిన్నయ్య చెప్పారు. బుధవారం తణుకు తహసీల్దార్ కార్యాలయంలో దీపావళి బాణసంచా వ్యాపారులు, పోలీసు, అగ్నిమాపక సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో దీపావళి బాణసంచా తయారీ కేంద్రాల వద్ద జరిగిన ప్రమాదాల దృష్టిలో ఉంచుకుని ఈ సంవత్సరం ఎవరికీ అనుమతులు ఇవ్వలేదన్నారు. బాణసంచా అమ్మకాల దుకాణాల వద్ద ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా దీపావళి జరుపుకునేలా వ్యాపారులు సహకరించాలని కోరారు. బాణసంచా షాపులలో సిగరెట్, బీడీ కాల్చే అలవాటు లేని వారినే సిబ్బందిగా నియమించుకోవాలని సూచించారు. షాపుల వద్ద ఎండు గడ్డి, ఇతర తేలికగా మండే వస్తువులను ఉంచవద్దని తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్, అత్తిలి తహసీల్దార్ రామాంజనేయులు, ఎస్‌ఐ పీ అప్పారావు, అగ్నిమాపక సిబ్బంది, బాణసంచా వ్యాపారులు పాల్గొన్నారు.

విద్యా శాఖపై జెడ్పీ చైర్‌పర్సన్ సమీక్ష



ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖాధికారులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

ఏలూరు(మెట్రో): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా విద్యా శాఖ ఉన్నత అధికారులతో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో నాడు – నేడు పనుల పురోగతి, 2023–24 సంవత్సరం పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలు, డ్రాపవుట్లపై దృష్టి పెట్టాలని, మధ్యాహ్న భోజనం, పాఠశాలల్లో పారిశుధ్యం, బాలికలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీ వంటి అంశాలపై సమీక్షించారు. 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.

ఎక్స్‌పోర్ట్ హబ్‌గా చేసేందుకు కృషి

ఏలూరు(మెట్రో): రాష్ట్రంలోని ప్రతి జిల్లాను ఒక ఎక్స్‌పోర్ట్ హబ్ గా చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని రాష్ట్ర కామర్స్, ఎక్స్‌పోర్ట్ కమిషనర్ కార్యాలయం జాయింట్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు అన్నారు. ఏలూరు జిల్లా పరిశ్రమల కేంద్రం బుధవారం ఈ పథకంపై జిల్లా స్థాయి స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ కార్యక్రమం నిర్వహించింది. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పి.ఏసుదాసు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎగుమతుల వివరాలు వెల్లడించారు. ఎగుమతులు రాబోయే ఐదేళ్లలో రెట్టింపు అవ్వడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలి.. ఉత్పత్తుల ఎగుమతి చేసే క్రమంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

పేదల కలల లోగిళ్లు

- ఉమ్మడి పశ్చిమలో శరవేగంగా గృహ నిర్మాణాలు
- ఏలూరు జిల్లాలో 25,304 ఇళ్లు పూర్తి
- డిసెంబర్ నాటికి మరో 25 వేల ఇళ్లు పూర్తికి లక్ష్యం
- నేడు వర్చువల్ విధానంలో చేబ్రోలు, దువ్వ లేఅవుట్ల ప్రారంభం



తణుకు మండలం దువ్వలో జగనన్న కాలనీ

సాక్షి ప్రతినిధి, ఏలూరు : అర్హులైన పేదలందరికీ సొంతింటి కల సాకారం కోసం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా వేలాది గృహాలను మంజూరు చేశారు. ఇప్పటికే వేల గృహాల నిర్మాణం పూర్తి కాగా.. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. నేడు వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా చేబ్రోలులో, పశ్చిమగోదావరి జిల్లా దువ్వలో ఏర్పాటు చేసిన లేఅవుట్లను ప్రారంభించనున్నారు.

ఏలూరు జిల్లాలోని ఏలూరు డివిజన్‌లో 458 లేఅవుట్లల్లో 60,042 ఇళ్లు, నూజివీడు డివిజన్‌లో 137 లేఅవుట్లలో 14,628 జంగారెడ్డిగూడెం డివిజన్‌లో 144 లేఅవుట్లలో 13,520 ఇళ్లు మంజూరయ్యాయి. మొత్తంగా జిల్లాలో 738 లేఅవుట్లలో 60,600 ఇళ్లు మంజూరయ్యాయి. 27,582 సొంత స్థలాల్లో ఇళ్ళు మంజూరు చేశారు. మొత్తం 98,874 ఇళ్లు మంజూరు కాగా 94,145 ఇళ్లు నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. 25,304 ఇళ్ళు పూర్తయి దాదాపు గృహప్రవేశాలు కూడా జరిగాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. ఈ డిసెంబర్ నాటికి మరో 25 వేల ఇళ్ళు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇంత వరకు జిల్లాలో రూ.663.75 కోట్లను ఖర్చు చేశారు. 1500 పైబడి ఇళ్ళు ఉన్న చోట్ల అదనపు సౌకర్యాలు కూడా కల్పిస్తున్నారు.



ఉంగుటూరు మండలం చేబ్రోలులో జగనన్న కాలనీ

మినీ టౌన్లను తలపిస్తున్న జగనన్న కాలనీలు

ఏలూరు కార్పొరేషన్ పరిధి కొమడవోలు లేఅవుట్‌లో 7,685 గృహాలకు రూ.2,195.34 లక్షలు వెచ్చించి గృహనిర్మాణాలను పూర్తి చేయిస్తున్నారు. మరో రూ. 5 లక్షలతో గోదాం నిర్మిస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ శాఖ రూ.10 లక్షలు వెచ్చించి హెచ్‌టీ లైన్లు ఏర్పాటు చేసింది. పోణంగి లేఅవుట్ పరిధిలో 4,852 గృహనిర్మాణాలకు రూ. 2667.88 లక్షలు వెచ్చించారు. లెవెలింగ్ కోసం రూ.4.17 కోట్లు ఖర్చుపెట్టారు. అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు. చొదిమెళ్ళ లేఅవుట్‌లో 3,898 గృహనిర్మాణాలు మంజూరు చేయగా ఇంతవరకు రూ.1456.75 లక్షలు వెచ్చించారు. అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారు. నూజివీడు లేఅవుట్‌లో లెవలింగ్‌కు రూ. 55 లక్షలు ఖర్చు చేయగా లేఅవుట్‌లో కల్వర్టులకు రూ. 4.30 లక్షలు, విద్యుత్ సౌకర్యానికి రూ.4 లక్షలు వెచ్చించారు.

నేడు చేబ్రోలు, దువ్వలో ప్రారంభోత్సవాలు

నేడు వర్చువల్ విధానంలో ప్రారంభించే చేబ్రోలు లేఅవుట్‌లో 181 గృహాలు మంజూరు కాగా ఇప్పటికే రూ.181.26 లక్షలు వెచ్చించి గృహ నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నారు. తాగునీటికి రూ. 21.94 లక్షలు, విద్యుత్ సౌకర్యానికి రూ.24.50 లక్షలు, ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి రూ.53 లక్షలు, అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు, ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.33 లక్షలు ఖర్చుచేశారు.

పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకు మండలం దువ్వ లేఅవుట్‌లో 682 ఇళ్లు మంజూరుకాగా 298 గృహాలు నేడు ప్రారంభం కానున్నాయి. ఆయా గృహాలకు విద్యుత్, తాగునీరు, ఇంకుడుగుంతలు అన్ని వసతులు కల్పించారు.

పశ్చిమలో 40,032 ఇళ్లు పూర్తి

తణుకు టౌన్: పశ్చిమగోదావరి జిల్లాలోని జగనన్న కాలనీల్లో 40,032 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామని కలెక్టర్ పీ ప్రశాంతి తెలిపారు. తణుకు మండలం దువ్వలోని జగనన్న లేవుట్‌లో గురువారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో 92,843 ఇళ్లు మంజూరు కాగా 40,032 ఇళ్లు పూర్తయినట్లు తెలిపారు. 52,811 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. తణుకు మండలం దువ్వ లేఅవుట్‌లో 682 ఇళ్లు మంజూరు 298 ఇళ్లను పూర్తి చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రారంభానికి సిద్ధమైన 40,032 ఇళ్లకు త్వరలో గృహోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆరు నెలల్లో ఇల్లు కట్టుకున్నాం



సొంతిల్లు కట్టుకునేందుకు ఎవరూ సాయం చేయలేదు. ఎన్నో అప్లికేషన్లు పెట్టాను. నాయకులు, అధికారుల చుట్టూ తిరిగాను. ఎవరూ సాయం చేయలేదు. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వలంటీర్ వచ్చి నాకు స్థలం మంజూరైందని చెప్పింది. నా భర్త, పిల్లలతో కలిసి సొంతింటిలో హాయిగా బతుకుతున్నా. ఇంతకన్నా జగన్‌మోహన్‌రెడ్డి ఏం చేయాలి. అందుకే ఆయన మాకు దేవుడితో సమానం.

– ఎం నాగేశ్వరమ్మ, జగనన్న కాలనీ, శనివారపుపేట

సొంతింటి కల నెరవేరింది



మేం విజయనగరం నుంచి 30ఏళ్ల క్రితం వలస వచ్చాం. కూలి పనులు చేసుకుని జీవిస్తున్నాం. ఇళ్లు లేకపోవడంతో అద్దె ఇంట్లోనే ఉన్నాం. ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టుకునేందుకు రుణం మంజూరు చేయడంతో కష్టపడి ఇళ్లు కట్టుకున్నాం.

– పెద్దిరెడ్డి లక్ష్మి, పెదపాడు

కలలో కూడా అనుకోలేదు



పది సంవత్సరాల నుంచి ఇల్లు లేకుండా ఇబ్బందులు పడ్డాం. నా భర్త ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తాడు. జగనన్న కాలనీలో ఇల్లు వస్తుందని కలలో కూడా అనుకోలేదు. సొంతింటి కల నెరవేరింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్ల మాకు ఇల్లు లభించింది.

– టేకుమూడి వరలక్ష్మి, లబ్ధిదారురాలు, చేబ్రోలు

చంద్రబాబు పాపం పండింది

ఉప ముఖ్యమంత్రి కొట్టు



పెదతాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రంలో 90 లక్షల మంది ఆడపడుచుల ఉసురు పోసుకున్న చంద్రబాబు పాపం పండడంతో జైల్లో ఉన్నాడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శించారు. బుధవారం రాత్రి తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాపం పండితే అనుభవించక తప్పదని పెద్దలు చెప్పిన మాట పొల్లు పోలేదన్నారు. రెండెకరాల నుంచి రూ.6 లక్షల కోట్లకు పడగలెత్తిన వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు. ఏం వ్యాపారం చేయకుండానే కోట్లు సంపాదించాడన్నారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ప్రజల నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. అమరావతి రియల్ ఎస్టేట్‌కు సంబంధించి ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టారన్నారు. అయితే, లింగమనేని, నారాయణ భూముల మీదుగా ఈ రింగ్ రోడ్డు ఉండేలా చూశారన్నారు. ఫైబర్ నెట్ కేసులో వందల కోట్లు దోచేశారన్నారు. ఒక పక్క తండ్రిని అరెస్టు చేస్తే మరో పక్క లోకేష్ తనను అరెస్టు చేస్తారనే భయంతో ఢిల్లీలోని సెవన్ స్టార్ హోటల్‌లో బస చేశాడన్నారు. తనకు సహకరించిన పీఏను అమెరికాకు, మరికొంతమందిని దుబాయ్‌కు పంపించేశాడని విమర్శించారు.

బాలికలు కలిసికట్టుగా సాగాలి

కలెక్టర్ ప్రశాంతి



అంతర్జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): బాలికలు కలిసికట్టుగా ఐకమత్యంగా ఏ సమస్య వచ్చినా తమ గళాన్ని వినిపించాలని కలెక్టరు ప్రశాంతి అన్నారు. బుధవారం స్థానిక శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక సంఘం ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమానికి కలెక్టరు పి.ప్రశాంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టరు మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకోవడానికి కారణాలను ఆమె వివరించారు. విద్యార్థినులు ప్రదర్శించిన ఫ్ల కార్డులను చదివి వాటి అర్థాన్ని కలెక్టరు వివరించారు. లింగ వివక్షను అంతం చేసే దిశగా అడుగులు వేయాలన్నదే ఈ రోజు ప్రధాన లక్ష్యమని, ప్రతి సంవత్సరం అక్టోబరు 11న అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. మహిళల భద్రత, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి అంశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని వాటిని మనం సద్వినియోగం చేసుకోవాలన్నారు. లింగ ఆధారంగా వివక్షత తరచుగా ఇంట్లోనే మొదలవుతుందని, తల్లిదండ్రులు కుటుంబ పెద్దలు అర్థం చేసుకుని మగవారితో సమానంగా ఆడవారిని పెంచాలని కలెక్టరు అన్నారు. పాఠశాల ఆవరణలో కలెక్టరు మొక్కలు నాటారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన బాలికలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతా రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ, తహసీల్దారు రవికుమార్, హెల్త్ ప్రోగ్రామ్ అధికారి సుగుణ రాజు, ప్రధానోపాధ్యాయురాలు జె.సుధారాణి పాల్గొన్నారు.

16 నుంచి ఈవీఎంల తనిఖీ

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16 నుంచి ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనాలని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ చాంబర్‌లో కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బందితో ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల పరిశీలన ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరుగుతుందని, జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలు వారి ప్రతినిధులను నామినేట్ చేయాలని తెలిపారు. ఈవీఎంలకు డ్యామేజ్‌లు జరిగాయా, మరమ్మతులున్నాయా, ఓటింగ్ సరిగా పడుతుందా, యంత్రాలన్నీ ఖచ్చితంగా పని చేస్తున్నాయా తదితర అంశాలను తనిఖీ చేసి సీల్ వేస్తామని, ఈ ప్రక్రియ లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని కోరారు. పార్టీల ప్రతినిధులు ఐడీ కార్డులతో హాజరు కావాలని, వారు హాజరయ్యే సమయాన్ని లాగ్‌బుక్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ తనిఖీ చేసిన ఈవీఎంలనే వచ్చే ఎన్నికలకు వినియోగిస్తారని తెలిపారు. చెక్ చేసిన ఈవీఎంల నుంచి 5 శాతం ఈవీఎంలను పొలిటికల్ పార్టీల ప్రతినిధులు రాండమ్‌గా తనిఖీ చేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ మొత్తం వెబ్ కాస్టింగ్ ద్వారా లైవ్‌లో ఎన్నికల కమిషన్ పరిశీలిస్తుందని, అదే విధంగా జిల్లా ఎన్నికల అధికారి కూడా పరిశీలిస్తారని తెలిపారు.

విశ్వకర్మ యోజనపై అవగాహన కల్పించాలి

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల ప్రగతి అందరికీ తెలిసేలా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో కలెక్టర్ స్కిల్ హబ్స్, ఓపెన్ స్కూల్ స్టూడెంట్స్ స్కిల్ ట్రైనింగ్ ఎన్‌రోల్‌మెంట్స్, విశ్వకర్మ యోజనపై సంబంధిత అధికారులతో అధికారులతో సమీక్షించారు. ఈ నెల 16న విశాఖపట్నంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్స్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి అనుగుణంగా జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలో తాడేపల్లిగూడెం, భీమవరం, నరసాపురం పట్టణాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడంతోపాటు, ఎంఓయులు కూడా చేసుకుంటామన్నారు. సమావేశంలో నైపుణ్యాభివృద్ధి అధికారి కృష్ణారెడ్డి, డీఈవో ఆర్.వెంకటరమణ, డీఎల్‌డీవో కేసిహెచ్ అప్పారావు, డీఆర్‌డీఏ పీడీ ఎమ్మెస్ఎస్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు సన్నద్ధం

- డిసెంబర్ 11 నుంచి ఆటల పోటీలు
- జిల్లాలో 535 గ్రామ, వార్డు సచివాలయాల్లో పోటీలు
- జిల్లాకు చేరిన స్పోర్ట్స్ కిట్స్



జిల్లాకు చేరిన క్రీడా సామాగ్రి

సాక్షి, భీమవరం: క్రీడలను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిస్తోంది. డిసెంబర్ 11 నుంచి జనవరి 15 వరకు క్రీడాసంబరాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. విద్యారంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం క్రీడలకు కూడా పెద్దపీట వేయడంతో క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. క్రీడలతో శరీర దారుఢ్యమేగాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. 17 ఏళ్లు పైబడిన వారికి కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, క్రికెట్, బాడ్మింటన్ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తారు. దీనికిగాను జిల్లాలోని 535 గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు.

ముందుగా గ్రామాలు, పట్టణాల్లోని వార్డు స్థాయిలో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, క్రికెట్, బాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తారు. అనంతరం మండలం, పట్టణ, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి విజేతలకు క్రీడా పరికరాలు బహూకరిస్తారు. నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి విజేతలకు నగదు బహుమతులు అందచేస్తారు.

ప్రధానంగా ఐదు రకాల ఆటల్లో క్రీడాకారులకు పోటీలు నిర్వహిస్తారు. వీటిలో వాలీబాల్ టీంలో 6 నుంచి 12 మంది, కబడ్డీ టీంకు 7 నుంచి 12 మంది, ఖో–ఖో టీంకు 9 నుంచి 12 మంది, క్రికెట్ టీమ్‌లో 11 నుంచి 16 మంది, బాడ్మింటన్ టీంకు ఇద్దరు చొప్పున క్రీడాకారులు ఉంటారు.

నగదు బహుమతులు ఇలా

నియోజకవర్గ స్థాయిలో బాడ్మింటన్ పోటీల విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు, జిల్లా స్థాయిలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, తృతీయ బహుమతిగా రూ.20 వేలు, రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతిగా రూ.లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.50 వేలు, తృతీయ బహుమతిగా రూ.30 వేలు అందిస్తారు. కబడ్డీ, వాలీబాల్, ఖో–ఖో, క్రికెట్ పోటీల్లో విజేతలకు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు, జిల్లా స్థాయిలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, తృతీయ బహుమతిగా రూ.20 వేలు, రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతిగా రూ.5 లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.3 లక్షలు, తృతీయ బహుమతిగా రూ.2 లక్షలు అందచేస్తారు.

క్రీడా పోటీల నిర్వహణకు కసరత్తు



ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఐదు రకాల క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నందున ఆసక్తి ఉన్న క్రీడాకారులంతా ముందుగా పేర్లు నమోదుచేసుకోవాలి. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడం వల్ల ఎంతో మంది ఉత్తమ క్రీడాకారులు తయారవుతారు.

– ఎండీ మెహర్‌రాజ్, స్పోర్ట్స్ సీఈవో, ఏలూరు

క్రీడా పరికరాల వివరాలు

ఆర్డనరీ క్రికెట్ కిట్– పురుషులు	1,070	నైలాన్ షటిల్ కాక్	1,605
ఆర్డనరీ క్రికెట్ కిట్– మహిళలు	535	వాలీబాల్ బాల్స్	1,605
ప్రొఫెషనల్ క్రికెట్ కిట్–పురుషులు	60	వాలీబాల్ నెట్	535
ప్రొఫెషనల్ క్రికెట్ కిట్–మహిళలు	30	కబడ్డీ నీ క్యాప్స్	840
బ్యాడ్మింటన్ ఆర్డనరీ కిట్స్	535	ఖోఖో యాంక్లెట్స్	840
		టెన్నికాయిట్ రింగ్స్	1,070

సచివాలయాల్లో సత్వర సేవలు అందించాలి

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలోని సచివాలయాల్లో విధులను వేగంగా నిర్వహించేలా పని సర్దుబాటుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ చాంబర్‌లో సచివాలయ సిబ్బంది రేషనలైజేషన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని మండలాల్లోని సచివాలయాల్లోని సిబ్బందిని ఇటీవల బదిలీల కారణంగా తగ్గించారన్నారు. సంబంధిత సచివాలయాలను గుర్తించి విధులను సరిగా నిర్వహించేందుకు మరో సచివాలయం నుంచి పని సర్దుబాటు కింద అవసరమైన ఉద్యోగులను తాత్కాలికంగా కేటాయించాలన్నారు. ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులు జాబితాలు సిద్ధం చేసుకుని, సిబ్బంది కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శోభారాణి, భీమవరం ఇన్‌చార్జ్ డీఎల్డీవో కె.వాణి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఫెన్సింగ్ ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక

సాక్షి, భీమవరం: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో పట్టణంలోని ఫెన్సింగ్ క్లబ్‌లో గురువారం జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జీఎస్‌పీ కృష్ణమోహన్ బుధవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు కాకినాడలో త్వరలో జరిగే 10వ రాష్ట్రస్థాయి స్టేట్ మీట్ ఫెన్సింగ్ సీనియర్ పురుష, మహిళలు, ఏడో రాష్ట్ర స్థాయి యూత్ (అండర్-23) పురుష, మహిళల చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. సాయంత్రం ఐదు గంటలకు జరిగే ఈ పోటీల్లో పాల్గొనే వారు ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఐడీ కార్డు కలిగి సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ కాపీ సమర్పించాలన్నారు. వారి వ్యక్తిగత ఫెన్సింగ్ ఎక్విప్‌మెంట్‌తో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 63042 52121, 96802 34566 నంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

కొనసాగుతున్న పవిత్రోత్సవాలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

జంగారెడ్డిగూడెం: గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో పవిత్రోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం ఉదయం యాగశాలలో విశేష హోమాలు, షోడశ కుంభ ఆరాధనలు, నిర్వహించారు. అనంతరం స్వామివారి ధ్రువ మూర్తికి చతుర్దశ కలశ స్నపనం, ఆలయంలోని సకల దేవతామూర్తులకు యాగశాలలోని కుంభములకు, ఆలయ శిఖరాలకు, ధ్వజస్తంభానికి పవిత్ర మాలలను అలంకరించి మంగళ హారతులు, తీర్థ ప్రసాద గోష్టి జరిపారు. వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు, యజ్ఞ బ్రహ్మ పానంగిపల్లి సత్య పవన్‌కుమార్ ఆధ్వర్యంలో వైఖానస ఆగమోక్తంగా నిర్వహించారు.

శిశువుల పాలిట సంజీవని.. 'నియోనేటల్'

- శిశువుల ఆరోగ్యానికి భరోసాగా నియోనేటల్ అంబులెన్స్‌లు
- వాహనంలో సిద్ధంగా అత్యంత ఆధునిక వైద్య పరికరాలు
- 108 నంబర్‌కు కాల్ చేస్తే అందుబాటులో వాహన సేవలు
- గోల్డెన్ అవర్స్‌లో పెద్దాసుపత్రులకు చేరుస్తున్న వైనం
- ఇప్పటివరకు 4 వేలకు పైగా పసికందుల తరలింపు

అనారోగ్య కారణాలతో పుట్టిన శిశువుల పాలిట సంజీవనిలా నిలుస్తున్నాయి అడ్వాన్స్‌డ్ నియోనేటల్ అంబులెన్స్ సేవలు. ఈ పసికందులను ఆఘమేఘాలపై ఆస్పత్రులకు తరలిస్తూనే వాహనంలో సిద్ధంగా ఉంచిన అత్యాధునిక వైద్య పరికరాల సాయంతో ప్రాణాపాయం నుంచి కాపాడుతున్నాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నియోనేటల్ అంబులెన్స్‌ల ద్వారా జిల్లాలో ఇప్పటివరకు నాలుగు వేలకు పైగా పసికందులను సురక్షితంగా ఆస్పత్రులకు తరలించారు.

తణుకు అర్బన్: శిశు మరణాలను నివారించేందుకు, శిశు సంరక్షణ కోసం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన నియోనేటల్ అంబులెన్స్ సేవలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. జిల్లా నలుమూలల నుంచి ఇతర జిల్లాల్లోని పెద్దాసుపత్రులకు పసికందులను సురక్షితంగా తరలిస్తూ వాహన సేవలు అజరామజరంగా నిలుస్తున్నాయి. గమ్యానికి చేరేలోపు శిశు సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటూ గోల్డెన్ అవర్స్‌లో పెద్ద ఆస్పత్రులకు చేరుస్తోంది నియోనేటల్ వాహనం. గతంలో జిల్లా కేంద్ర ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులు ప్రసవం అయిన తరువాత తక్కువ బరువుతో, గుండె జబ్బులు వంటి సమస్యలతో పుట్టిన బిడ్డలు.. వాహనాల్లో సరైన సౌకర్యాలు లేక మెరుగైన వైద్యానికి తరలించే క్రమంలోనే శిశు మరణాలు సంభవించేవి. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమస్యను గుర్తించి నవజాత శిశువులకు అవసరమైన అన్ని వసతులను వాహనాల్లో ఏర్పాటు చేసి జిల్లాలో ఒక వాహనాన్ని అందుబాటులో ఉంచి బిడ్డలను పెద్దాసుపత్రులకు తరలిస్తున్నారు.



నియోనేటల్ అంబులెన్స్



వాహనంలో వైద్యసేవలు పొందుతూ ప్రయాణిస్తున్న శిశువు



వాహనంలో ఇంక్యుబేటర్‌లో చికిత్స పొందుతున్న శిశువు

వాహనంలో సౌకర్యాలు ఇవే..

వాహనంలో అత్యాధునిక సౌకర్యాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. రూ.కోటి విలువైన వెంటిలేటర్, ఇంక్యుబేటర్, సిరంజి ఇన్ఫ్యూజన్ పంపు, ఆక్సిజన్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. బరువు తక్కువగా పుట్టిన, నెలలు నిండకుండానే జననాలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఐదు కేజీల కన్నా తక్కువ, గుండె జబ్బులు వంటి శిశు జననాల్లో వెంటనే ప్రసవం అయిన ప్రాంతం నుంచి పెద్ద ఆస్పత్రులకు శిశువులను ఈ వాహనంలో తరలిస్తున్నారు. 108 నంబర్‌కు డయల్ చేయడం ద్వారా ఈ సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఆక్సిజన్‌తో చిన్న ఆస్పత్రుల నుంచి పెద్ద ఆస్పత్రులకు, ఇంటి నుంచి పెద్ద ఆస్పత్రులకు తరలించడంలో ఈ వాహనం కీలకపాత్ర పోషిస్తుంది. ఈ వాహనానికి ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు ఎమర్జన్సీ మెడికల్ టెక్నీషియన్స్ (ఈఎంటీ) 24 గంటలు సేవలు అందిస్తున్నారు.

2020లో సేవలు ప్రారంభం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడగానే 2020 జూలైలో రాష్ట్ర వ్యాప్తంగా 26 వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లోను ఈ వాహన సేవలు అందుతున్నాయి. ముఖ్యంగా 23 జిల్లాలకు ఒక్కో వాహనం చొప్పున ఉంచి మరొక 3 వాహనాలు అదనంగా అందుబాటులో ఉంచారు. తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రి ఆవరణలో ఉన్న వాహనం ద్వారా జిల్లా నలుమూలల నుంచి శిశువులను అత్యవసర వైద్యసేవలకు విజయవాడ, గుంటూరు, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ తరహా సేవలు ప్రైవేటు వాహనంలో అయితే సుమారుగా రూ.30 వేల వరకు ఖర్చయ్యే అవకాశం ఉంది.

4 వేలకు పైగా శిశువులను తరలించాం



నియోనేటల్ అడ్వాన్స్ వాహనం అందుబాటులోకి వచ్చిన తరువాత శిశు మరణాలు తగ్గాయి. చిన్న ఆస్పత్రి నుంచి పెద్దాసుపత్రికి తరలించే క్రమంలో వెంటిలేటర్, ఆక్సిజన్ వంటి సదుపాయాలతో సురక్షితంగా ఆస్పత్రి బెడ్ వరకు చేరుస్తున్న తరుణంలో ఈ వాహన సేవలు సంజీవనిలా నిలుస్తున్నాయి. వాహనాలు ప్రారంభించిన తరువాత ఇప్పటివరకు 4వేలకు పైగా శిశువులను సురక్షితంగా తరలించాం.

– బీవీవీహెచ్ ప్రకాష్‌బాబు, నియోనేటల్ 108 వాహన జిల్లా మేనేజర్

శిశు మరణాలు నిరోధించేందుకే



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2020లో రాష్ట్ర వ్యాప్తంగా నియోనేటల్ వాహనాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రి ఆవరణలో ఈ వాహనం అందుబాటులో ఉంది. శిశువులకు అత్యవసర వైద్యసేవలు అవసరమైన సందర్భంలో ఈ వాహనంలో ఉన్న వెంటిలేటర్, ఆక్సిజన్ అందిస్తూ పెద్ద ఆస్పత్రులకు తరలిస్తున్నాం.

– దాసరి రాజు, నియోనేటల్ వాహన జిల్లా కో–ఆర్డినేటర్

వాహనంలో అత్యాధునిక వసతులు



నియోనేటల్ వాహనంలో అత్యాధునిక వసతులు అందుబాటులో ఉన్నాయి. నెల రోజుల లోపు శిశువుకు ఎటువంటి అత్యవసర వైద్యసేవలు అవసరమైనా 108 నంబర్‌కు సమాచారం ఇస్తే నేరుగా వారి వద్దకే వచ్చి బిడ్డను వారు కోరిన ఆస్పత్రిలో చేరుస్తాం. నాలుగు సంవత్సరాలుగా ఈ వాహనం ద్వారా తరలించే శిశువుల్లో దారిలో ఒక్క శిశు మరణం కూడా నమోదు కాలేదు.

– ఎం.రాధిక, నియోనేటల్ 108 వాహన ఈఎంటీ, తణుకు

బైక్ దొంగల ముఠా అరెస్ట్

రూ.10 లక్షల విలువైన తొమ్మిది బైక్‌లు స్వాధీనం



బైక్ దొంగల ముఠాను చూపుతున్న డీఎస్పీ జయసూర్య

హనుమాన్‌జంక్షన్ రూరల్: చాకచక్యంగా ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్న ముఠా సభ్యులను వీరవల్లి పోలీసులు అరెస్ట్ చేసి, వీరి నుంచి 9 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను గన్నవరం డీఎస్పీ జయసూర్య వీరవల్లి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం వివరించారు. ఈ నెల 10వ తేదీన బాపులపాడు మండలం ఎ.సీతారామపురం వద్ద కైకలూరుకు చెందిన గుంటూరు మణిబాబును ఇద్దరు వ్యక్తులు బెదిరించి రూ.వెయ్యి నగదు, బైక్‌ను అపహరించుకునిపోయిన ఘటనపై వీరవల్లి ఎస్‌ఐ చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఈ కేసులో తీగ లాగితే డొంక కదిలినట్లుగా ఏకంగా 40కి పైగా కేసుల్లో ముద్దాయిగా ఉన్న పులవర్తి లీలసాయి గుప్తా ముఠా బండారం బయట పడింది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం మోడీ గ్రామానికి చెందిన చిప్పల యోగేశ్వర రావు, పాలకోడూరు మండలం కుమదవరానికి చెందిన దాసి విజయ్‌తో కలిసి ఆకివీడుకు చెందిన పులవర్తి లీలసాయి గుప్తా ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఈ ముగ్గురు కలిసి కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల బైకు దొంగతనాలకు పాల్పడ్డారు. వీరివల్లి జాతీయరహదారిపై పాత చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా వీరు పోలీసులకు చిక్కారు. పులవర్తి లీలసాయి గుప్తాపై ఆకివీడు, ఉండి, భీమవరం, జంగారెడ్డిగూడెం, ఉంగ్రాజవరం, కైకలూరు, పాలకోడూరు, తణుకు పోలీస్ స్టేషన్లలో 40కి పైగా కేసులు ఉండగా, దాసి విజయ్‌పై 10 కేసులు నమోదైనట్లుగా డీఎస్పీ జయసూర్య వివరించారు. వీరి నుంచి రూ.10.24 లక్షల విలువ చేసే నాలుగు రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహనాలు, మూడు హోండా యూనికార్న్ బైక్‌లు, బజాజ్ పల్సర్, యమహా బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లుగా చెప్పారు. ఈ ముగ్గురిని అరెస్ట్ చేసి నూజివీడు కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో చురుగ్గా వ్యవహరించిన హనుమాన్‌జంక్షన్ సీఐ అల్లు నవీన్ నరసింహమూర్తి, వీరవల్లి ఎస్‌ఐ చిరంజీవిని డీఎస్పీ జయసూర్య అభినందించారు.

6 మెడికల్ షాపులకు నోటీసులు

భీమవరం (ప్రకాశం చౌక్): నిబంధనలు అతిక్రమించిన ఆరుగురు మెడికల్ షాపు యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు భీమవరం ఔషధ నియంత్రణ అధికారి అబిత్ అలీ బుధవారం చెప్పారు. భీమవరంలోని తన కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. భీమవరం డివిజన్ పరిధిలో ఉన్న 9 మండలాల్లోని ఆసుపత్రుల్లో, బయట ఉన్న మెడికల్ షాపుల్లో ఇటీవల తనిఖీలు చేశామన్నారు. ఆయా ఆసుపత్రుల్లో ఉన్న 6 మెడికల్ షాపుల్లో నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించి షాపు యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. వీటిలో అక్షర ఆస్పత్రి మెడికల్ షాపు (భీమవరం), అశోక్ కిడ్నీ ఆస్పత్రి మెడికల్ షాపు (భీమవరం), లక్ష్మీ ఆస్పత్రి మెడికల్ షాపు (ఆకివీడు), రామ్ ఆస్పత్రి మెడికల్ షాపు (ఆకివీడు), శ్రీనివాస మెడికల్ కృష్ణ ఆస్పత్రి (ఆకివీడు), కుమార్ మెడికల్ ప్రగతి ఆస్పత్రి (భీమవరం) నోటీసులు ఇచ్చామన్నారు. ఫార్మాసిస్టులు లేకపోవడం, బిల్లులు లేకుండా మందుల విక్రయాలు, అధిక ధరలకు విక్రయాలు, తక్కువ విస్తీర్ణంలో షాపుల ఏర్పాటు తదితర నిబంధనలు అతిక్రమించడంతో ఈ చర్య తీసుకున్నామన్నారు. ఫార్మాసిస్టు లేకుండా మెడికల్ షాపు నిర్వహించినా, బిల్లులు ఇవ్వకుండా మందులు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నోటీసు చూపిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అలీ

సుపారీ గ్యాంగ్‌లో మరో నిందితుడి అరెస్ట్

ఏలూరు టౌన్: ఏలూరులో సుపారీ గ్యాంగ్ కేసులో ఇప్పటికే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేయగా, తాజాగా మరో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఏలూరు టూటౌన్ సీఐ పి.చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం రాత్రి ఆయన వివరాలు వెల్లడించారు. గుంటూరు జిల్లాకు చెందిన అన్నే కాంతారావు ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్న సందర్భంలో కారు డ్రైవర్, నకిలీ పోలీస్‌గా గ్యాంగ్‌లో పనిచేసిన అంబటి సురేష్ అనే వ్యక్తిని ఈనెల 10న ఏలూరులో అదుపులోకి తీసుకున్నామన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాలతో ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రెండు పోలీస్ బృందాలు హైదరాబాద్, విశాఖలో నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసిందన్నారు. నిందితుడు సురేష్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా రావులపాలెం సమీపంలో రావులపాడు జాతీయ రహదారి పక్కన కృష్ణా రెసిడెన్సీలో ప్రధాన నిందితుడు నాగరాజు అలియాస్ రఘువర్మ పరిచయం అయ్యాడనీ, డ్రైవర్‌గా, నకిలీ పోలీస్‌గా నటిస్తే డబ్బులు ఇస్తానని చెప్పటంతో సుపారీ గ్యాంగ్‌తో చేతులు కలిపినట్లు పోలీసుల విచారణలో వెల్లడించాడు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నామని సీఐ చంద్రశేఖర్ చెప్పారు.

● గడపగడపకు సంక్షేమం



పెంటపాడు: పెద తాడేపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



ఉండి: పాందువ్వలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు


నన్నయ ప్రాంగణంలో మెస్ ప్రారంభం

తాడేపల్లిగూడెం: పట్టణంలోని నన్నయ వర్సిటీ ప్రాంగణంలో ఉమెన్స్ హాస్టల్ మెస్‌ను వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.పద్మరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను తీర్చడానికి మెస్‌ను ప్రారంభించామన్నారు. ప్రాంగణంలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. మెస్‌లో రుచికరమైన భోజనం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ టి.అశోక్‌ను కోరారు. సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


మద్యం మత్తులో పురుగుమందు తాగి..

ముసునూరు: మద్యం మత్తులో పురుగుమందు తాగి, ఆసుపత్రి పాలైన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఎస్సై ఎం.కుటుంబరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బాసవరప్పాడుకు చెందిన తలకొండ నాగరాజు (36) మద్యానికి బానిసగా మారాడు. మద్యం మత్తులో మంగళవారం రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అతనిని నూజివీడుకు తీసుకువెళ్లగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ దుర్మరణం



పూళ్ల వద్ద రోడ్డు ప్రమాదం దృశ్యం



అమర్నాథ్ మృతదేహం

భీమడోలు: పూళ్ల వద్ద జాతీయ రహదారిపై ముందు వెళుతున్న 108 అంబులెన్స్ వాహనాన్ని వెనుక నుంచి బైక్‌పై వేగంగా వచ్చి ఢీకొన్న ఘటనలో ఆర్టీసీ డ్రైవర్ దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. నిడదవోలు మండలం పురుషోత్తమపల్లికి చెందిన వస్కా అమర్నాథ్ (35) నిడదవోలు ఆర్టీసీ డిపోలో కాంట్రాక్ట్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం వ్యక్తిగత పనులపై బైక్‌పై ఏలూరు బయలుదేరాడు. పూళ్ల వద్దకు వచ్చేసరికి ముందు వెళుతున్న 108 వాహనాన్ని వెనుక నుంచి అతివేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన అతనిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు తరలించారు. ఎస్సై చావా సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దైవ దర్శనానికి వెళుతూ అనంతలోకాలకు..

- ఆగి ఉన్న కంకర మిక్సర్‌ను ఢీకొన్న పార్శిల్ లారీ
- రోడ్డు పక్కన సేదదీరుతున్న ఇద్దరు భక్తుల మృతి
- మృతులు గోదావరి జిల్లాల వాసులు

బిట్రగుంట: మితిమీరిన వేగంతో వస్తున్న పార్శిల్ లారీ ఆగి ఉన్న లారీని ఢీకొని పక్కనే విశ్రాంతి తీసుకుంటున్న భక్తులపైకి దూసుకెళ్లిన ఘటన బోగోలు మండలం కడనూతల వద్ద బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు భక్తులు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఏలూరు జిల్లా నిడమర్రుకు చెందిన సుబ్బరాజు (65), తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం వేములూరుకు చెందిన రామానాయుడు (65) గోవిందమాల ధరించి కాలినడకన తిరుమలకు ఈ నెల ఆరో తేదీన బయల్దేరారు. బుధవారం మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో కడనూతలకు చేరుకున్నారు. రోడ్డు పక్కనే చెట్ల నీడన ఉన్న కంకర మిక్సర్ లారీ పక్కన విశ్రాంతి తీసుకోసాగారు. ఈ సమయంలో చెన్నై నుంచి ఒంగోలుకు మితిమీరిన వేగంతో వెళుతున్న పార్శిల్ లారీ అదుపుతప్పి తొలుత కంకర మిక్సర్ లారీని ఢీకొని, పక్కనే విశ్రాంతి తీసుకుంటున్న ఇద్దరు భక్తులపైకి దూసుకెళ్లింది. అప్పటికీ వేగం అదుపులోకి రాకపోవడంతో రోడ్డు పక్కనే ఉన్న ఐరన్ మెష్‌ను ఢీకొని నిలిచిపోయింది. ప్రమాదంలో సుబ్బరాజు, రామానాయుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న బిట్రగుంట పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. మితిమీరిన వేగం, డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు.



రోడ్డుపై మృతదేహాలు

15న మున్సిపల్ ఉద్యోగుల రాష్ట్ర సమావేశం

సాక్షి, భీమవరం: ఏపీ మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం ఈనెల 15న భీమవరంలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కృష్ణమోహనరావు చెప్పారు. పట్టణంలోని టౌన్ హాల్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల నుంచి, 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు 300 మందికి పైగా హాజరుకానున్నారని అన్నారు. వీరితోపాటు మున్సిపాలిటీల్లో ఎనిమిది సంఘాలకు చెందిన మరో 400 మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఇటీవల విజయవాడ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు మంత్రి ఆదిమూలపు సురేష్‌తోపాటు జిల్లా మంత్రులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, ఎమ్మెల్సీలు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించి వాటిని ప్రజాప్రతినిధులకు తెలియజేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వెంకటరమణ, ఎ.నానాజీ, ఎ.లక్ష్మణబాబు, పి.గోపాలం, పి.వెంకటలక్ష్మి, ఎ.లక్ష్మణ్ పాల్గొన్నారు.

రైళ్లలో చోరీలు చేస్తున్న దొంగ అరెస్టు

112 గ్రాముల బంగారం స్వాధీనం



అరెస్టు చేసిన నిందితుడితో రైల్వే పోలీసులు

తాడేపల్లిగూడెం: రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఒక దొంగను రైల్వే పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. రాజమండ్రి రైల్వే డీఎస్పీ బీవీఎస్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు భీమవరం రైల్వేలైన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శంకరరావు, తాడేపల్లిగూడెం జీఆర్‌పీ సబ్ ఇన్‌స్పెక్టర్ జి.హరిబాబు, ఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి ఒక బృందంగా ఏర్పడి దొంగను పట్టుకున్నారు. రైళ్లలో మహిళల మెడల నుంచి బంగారు వస్తువులు అపహరిస్తున్న ఉండి మండలం చెరుకువాడ గ్రామానికి చెందిన బాలం ఇస్సాకు అనే వ్యక్తిని నిడదవోలు ఔటర్ సమీపంలోని బసివిరెడ్డి పేటలో మంగళవారం మధ్యాహ్నం అరెస్టు చేసినట్టు తాడేపల్లిగూడెం రైల్వే ఎస్సై హరిబాబు చెప్పారు. నిందితుడి నుంచి రూ.6.72 లక్షల విలువైన 112 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుని విజయవాడ ఏడో ఏజేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్టు ఎస్సై హరిబాబు చెప్పారు.

కొండచిలువ హతం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమలలో మేకను చంపి మింగేందుకు ప్రయత్నిస్తున్న ఓ కొండచిలువను స్థానికులు హతమార్చారు. స్థానిక పోలీస్ క్వార్టర్స్ సమీపంలో పి.పోసియ్య తన మేకలను మేపేందుకు కాలనీ శివారుకు తోలుకెళ్లాడు. భారీ కొండచిలువ ఓ మేకను చంపి మింగేందుకు ప్రయత్నిస్తుండగా పోసియ్య గమనించి కొందరు యువకుల సహాయంతో కొండచిలువను పలుగులు, కర్రలతో కొట్టి చంపాడు. కొండచిలువను, మేకను కాలనీలోకి తీసుకురాగా స్థానికులు ఆశ్చర్యంగా తిలకించారు.

క్లుప్తంగా

21న ప్రత్యేక లోక్ అదాలత్


డి.సత్యవతి, నాల్గవ అదనపు జిల్లా జడ్జి, తణుకు

తణుకు అర్బన్: తణుకు కోర్టులో ఈనెల 21వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని నాల్గవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయసేవా సంస్థ చైర్‌పర్సన్ డి.సత్యవతి అన్నారు. తణుకు కోర్టులో బుధవారం ప్రత్యేక లోక్ అదాలత్‌పై విలేకరులకు పలు విషయాలు వెల్లడించారు. ముఖ్యంగా తణుకు కోర్టులలో పెండింగ్‌లో ఉన్న మోటారు వాహన ప్రమాదకేసులు, భూనష్ట పరిహారం కేసులకు సంబంధించి కక్షిదారుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కావున కక్షిదారులంతా ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగపరచుకుని కేసుల పరిష్కారానికి తోడ్పడాలని సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయినికి సత్కారం

తణుకు టౌన్: పట్టణంలోని నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఏవీ రామలక్ష్మికి బుధవారం సాయంత్రం తణుకు పైడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సత్కరించారు. పైడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎ ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన ఈ సత్కార సభలో రామలక్ష్మి గణిత బోధనలో విద్యార్థులకు సేవలను వివరించారు. ఈ సందర్భంగా రామలక్ష్మిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు


గూడెం ఏరియా ఆసుపత్రిలో చిన్నారులకు వైద్యపరీక్షలు చేయిస్తున్న వైద్యులు

పెంటపాడు: ఎదుగుదల లోపం, పోషకాహార లేమి వల్ల కలిగే వ్యాధులపై ఐదేళ్ల లోపు వయస్సున్న చిన్నారులకు తప్పక వైద్య పరీక్షలు చేయించాలని ఆర్డీఓ కె.చెన్నయ్య, ఐసీడీఎస్ సీడీపీఓ టీఎల్ సరస్వతీ సూచించారు. న్యూట్రిషినల్ ఎస్సెస్‌మెంట్ ఆఫ్ చిల్డ్రన్ (ఎన్ఏసీ), (చిన్నారుల ఎదుగుదల లోపాల గుర్తింపు) కార్యక్రమంలో భాగంగా పెంటపాడు మండలాన్ని కలెక్టర్ ప్రశాంతి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని, దీనిలో భాగంగా తొలిరోజు విప్పర్రు, జట్లపాలెం గ్రామాలకు చెందిన 45 మంది చిన్నారులకు తాడేపల్లిగూడెం ఏరియా ఆస్పత్రిలో డీసీహెచ్ఎస్ పి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పిల్లల వైద్య నిపుణులు కె.సాంబశివరావు, చైతన్యకిరణ్, పెథాలజిస్ట్ రమ్య శృతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు చిన్నారులకు ఉన్న లోపాలపై పలు రకాల వైద్య పరీక్షలను చేశారు. ఇమ్యూనేజేషన్, ఫ్యామిలీ హిస్టరీ, సోషల్ ఎకనామిక్ హిస్టరీల ఆధారంగా తల, గుండె, చర్మం, తదితర విభాగాలలో లోపాలు గుర్తించి చిన్నారులు శారీరకంగా, మానసికంగా ఎదుగుదల ఉండేలా పరీక్షలు చేస్తారని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు.

లెర్నింగ్ ప్రాజెక్ట్‌పై దృష్టి సారించాలి

సాక్షి, భీమవరం: స్థానిక విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు స్పార్క్ ట్యాంక్ -2023 ఫైనల్స్ కార్యక్రమం జరిగినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ తెలిపారు. విద్యార్థులు లోతైన కంటెంట్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. టెక్నాలజీ, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలన్నారు. అన్ని శాఖల సహాయంతో లెర్నింగ్ ప్రాజెక్ట్‌లను చేయాలని సూచించారు. స్పార్క్ ట్యాంక్ -2023 ద్వారా ప్రాజెక్ట్‌లు చేసిన బృందాల్లో విజేతలను ప్రకటించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో మొత్తం 120 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, డాక్టర్ ఎంకే కౌశిక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎరువుల వాడకాన్ని నియంత్రించాలి

పాలకోడేరు: రసాయనిక ఎరువులు వాడకాన్ని నియంత్రించేందుకు సేంద్రియ వ్యవసాయమే శరణ్యమని జిల్లా పంచాయతీ అధికారి జీకేవీ మల్లికార్జునరావు అన్నారు. జిల్లాలోనే మొట్టమొదటి సారిగా పాలకోడేరు మండలంలోని గొరగనమూడి రైతు భరోసా కేంద్రంలో ఆర్గానిక్ వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ, విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ 1960లో ఆహార కొరతను అధిగమించేందుకు ఆధునిక వ్యవసాయ విప్లవాన్ని అభివృద్ధి చేసేందుకు శాస్త్రవేత్తలు ఎంతగానో కృషి చేశారని అన్నారు. అయితే రైతులు రసాయనిక ఎరువులను విచ్చలవిడిగా వాడటం వల్ల భూములు సారవంతాన్ని కోల్పోయాయని తెలిపారు. దీనికి విరుగుడు సేంద్రియ వ్యవసాయం చేపట్టడమేనని స్పష్టం చేశారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్

పాలకోడేరు: శృంగవృక్షం హైస్కూల్‌లో చదివిన 1984-85 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ నిమిత్తం బుధవారం రూ.20 వేల నగదును హెడ్‌మాస్టర్ తోట కాశీజగన్నాథంకు అందజేశారు. కార్యక్రమంలో పీఈటీలు మహ్మద్ ఖుద్దూస్, కె.చిట్టిబాబు పాల్గొన్నారు.

‘సురక్ష’తో పేదల ఆరోగ్యానికి భరోసా

- పలు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు
- వేలాది మంది పేదలకు వైద్యం


తాడేపల్లిగూడెం రూరల్: రోగులకు మందులు అందజేస్తున్న దృశ్యం


పెంటపాడు: ఆరోగ్యసురక్ష శిబిరంలో రోగులకు మందులు అందజేస్తున్న సర్పంచ్ చింతపల్లి లక్ష్మి, పార్టీ నాయకులు


తణుకు టౌన్: తేతలిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తణుకు టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని తాడేపల్లిగూడెం ఆర్డీవో కె చిన్నయ్య చెప్పారు. బుధవారం తణుకు రూరల్ మండలం తేతలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పీ శ్రీనివాసరావు, ఎంపీడీవో కె కిరణ్‌కుమార్, గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కోట నాగేశ్వరరావు, మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు సరెళ్ల వీర తాత, నాయకులు బీ రామకృష్ణంరాజు, కోట స్వామీజీ , గ్రామ కార్యదర్శి వెంకట నారాయణ, వైద్యులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

అత్తిలిలో 816 మందికి...

అత్తిలి: ప్రతి ఇంటికీ ఉచిత ఆరోగ్యం అందించడానికి జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. బుధవారం అత్తిలి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పైబోయిన మాట్లాడుతూ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకి మనమందరం అండగా నిలబడాలని అన్నారు. శిబిరంలో 544 మందికి జనరల్ పరీక్షలు, 52 మందికి ప్రసూతి సేవలు, 36 మందికి మానసిక చికిత్సలు, 108 మంది చిన్నపిల్లలకు చికిత్స, 76 మందికి కంటి పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంటా విజేత నాగరాజు, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, బూత్ కన్వీనర్ గారపాటి నాగరాజు, సేవాదళ్ అధ్యక్షుడు కంకటాల సతీష్, వార్డుమెంబర్ మాధవి, సబ్బితి రాజేష్, వైద్యులు డాక్టర కె నాగరాజు, డాక్టర్ చాంముండేశ్వరి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ సాయిబాలాజీ, ఎంపీడీవో ఎండీ అమీలుజమ పాల్గొన్నారు.

ఇరగవరంలో 825 మందికి..

ఇరగవరం: మండలంలోని కత్తవపాడు గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా డ్వామా పీడీ ఎస్ టీవీ రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందించి వారిని పూర్తి ఆరోగ్యవంతులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కె ఇల్లిందలపర్రు గ్రామంలో ముందుగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే నిర్వహించి గ్రామంలో టోకెన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో 825 మంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, ఎంపీడీవో ఎ శ్రీనివాస్, నాయకులు జవ్వాది సురేష్, కార్యదర్శి వి రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష భరోసా

తాడేపల్లిగూడెం రూరల్: ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష భరోసాగా నిలుస్తుందని మండల ప్రత్యేకాధికారి ఎ.దుర్గేష్ అన్నారు. బుధవారం మండలంలోని నందమూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రత్యేకాధికారి దుర్గేష్ మాట్లాడుతూ గుండె, ఎముకలు, కంటి తదితర వ్యాధులకు ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తారన్నారు. అవసరమైన వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రజల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామ స్థాయిలోనే వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. వైద్య శిబిరాలను వినియోగించుకుని, వైద్య సేవలు పొందాలన్నారు. మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యం ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అనంతరం వైద్యులు ఏవీ.వెంకటేష్, జి.రూప దివ్య, సూర్యసుభాషి, పి.గీతిక, కాంచన తదితరులు 350మందికి వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీటీసీ వీర్లపాటి జ్యోతి, మాజీ సర్పంచ్ కోనేటి దానయ్య, పంచాయతీ కార్యదర్శి ఆకుల లక్ష్మీ మణికంఠీశ్వరి, సీహెచ్‌వోలు అరిగెల కోట సత్యవతి, సూర్య, జి.రూపాదేవి, సీహెచ్.శిరోమణి, ఏఎస్ఎం ఎ.రాజేశ్వరి, జి.దీవెనమ్మ, సీహెచ్.విజయనిర్మల, ఆశా కార్యకర్తలు ఎస్.కనకదుర్గ, వై.వెంకటలక్ష్మి, ఎం.దేవి, ఎ.అంబిక, కే.రమణి, ఆరోగ్య మిత్ర ఎస్.సునీత, ఫార్మాసిస్ట్ డి.అప్పన్న, నాయకులు వీర్లపాటి సత్యనారాయణ, దుళ్ళ వెంకటసూర్యనారాయణ, ఉప సర్పంచ్ సరిపల్లి చిట్టిరాజు, కల్లేపల్లి కృష్ణంరాజు, కొప్పిశెట్టి సుధ, మునికోటి అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్యసురక్ష.. అన్ని వర్గాలకు మేలు

పెంటపాడు: సీఎం జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో) జీవీకే మల్లికార్జునరావు, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతిలు పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం పెంటపాడు మండలం మీనవిల్లూరు సచివాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ చింతపల్లి లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. విద్యార్థులు కూడా ఈ జగనన్న సురక్ష సేవలను సద్వినియోగం చేసుకొనేలా చూడాలని ఎంపీడీవో బాలాజీకి సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు సాంబయ్యలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాల ద్వారా మంచి వైద్యం అందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కరిమజ్జి దేవికారాణి, పార్టీ నాయకులు కొండ్రెడ్డి సత్యనారాయణ, గోకా వెంకటేశ్వరరావు, పెంటపాడు, ముదునూరు వైద్యాధికారులు వి.మౌనిక, డాక్టర్ పూజిత, గ్రామ కార్యదర్శి అప్పలరాజు, ప్రత్యేక వైద్యులు వంశీ(ఆర్థో), పి.నవీన్ (జనరల్ సర్జన్) కంటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, తదితర వైద్యులు వచ్చిన రోగులకు పలు రకాల వైద్యపరీక్షలు చేసారు. ఈ శిబిరంలో ఎంపీహెచ్ ఈవో సత్యనారాయణ, పూజ్యం శ్రీనివాస్, ఫార్మాసిస్టు రాంబాబు, ముదునూరు, పెంటపాడు పీహెచ్‌సీలకు చెందిన వైద్యసిబ్బంది, ఈశ్వరి, మెర్సీ, రజనీరత్నం, నాగమణి, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలతో పాటు, ఈవోపీఆర్డీ ప్రసాద్, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.


అత్తిలి: వైద్యసేవలను పర్యవేక్షిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఇరగవరం: కత్తవపాడులో జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న అధికారులు


తాడేపల్లిగూడెం రూరల్: రోగులకు కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

నవాబుపాలెం శ్మశాన వాటికలో వాటర్ స్పింక్లర్లు ఏర్పాటు


నవాబుపాలెం దళిత శ్మశాన వాటికలో వాటర్ స్పింక్లర్లను ఏర్పాటు చేసిన దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: ఏ దళిత వాడ చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్టుగా నేడు మండలంలోని నవాబుపాలెం దళితవాడ నెలకొంది. గ్రామంలో 650 మంది జనాభా ఉన్నా శ్మశాన వాటికకు సంబంధించి దహన సంస్కారాలు పూర్తయిన తర్వాత స్నానాలు చేసేందుకు కనీస మౌలిక సదుపాయాలు లేక స్థానికులు అనేక అవస్థలు పడుతున్నారు. దళితవాడలో ఎవరు మృతి చెందినా దహన సంస్కారాలు పూర్తయిన తర్వాత స్నానాలు చేసేందుకు రైలు పట్టాలను దాటి గోదావరి ఏలూరు కాలువకు చేరుకుని స్నానాలు ఆచరించవలసిన దుస్థితి ఉంది. దీన్ని గుర్తించిన గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ మెహెర్‌ప్రసాద్ స్పందించారు. తండ్రి బాటలోనే దళిత సామాజికవర్గంతో తనకున్న అనుబంధంతో తన సొంత నిధులు రూ.3లక్షలు వెచ్చించి శ్మశాన వాటికలో బోరు, విద్యుత్, ట్యాంకు, నీటి స్ప్రింక్లర్లను ఏర్పాటు చేశారు. బుధవారం దీనిని మెహెర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందిస్తున్నారు. తన తల్లిదండ్రులు ధనరాజు - జానకీదేవి జ్ఞాపకార్థం వీటిని సమకూర్చినట్లు మెహెర్‌ప్రసాద్ తెలిపారు. అనంతరం స్థానికంగా 750మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్.జాన్సన్, కే.రఘుకిషోర్, సింగవరపు సునీల్‌కుమార్, బండి శ్రీనివాస్, బండి నాగేంద్ర, దున్నా పీటర్, దున్నా సునీత, మార్లపూడి రోజా, ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలి


అత్తిలి మండలం బల్లిపాడు హైస్కూల్‌లో మాట్లాడుతున్న హెచ్‌ఎం దత్

అత్తిలి: బాలికలు అన్ని రంగాల్లో మగవారికంటే ముందుండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైఎస్సార్‌సీఎం దత్ చెప్పారు. అత్తిలి మండలం బల్లిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌ఎం దత్ మాట్లాడుతూ భావి భారతంలో బాలికలే రేపటి తల్లులని. వీరందరూ చక్కగా అన్ని విషయాల్లో అవగాహన పెంచుకుని విద్యను అభ్యసించాలన్నారు. సాహితీ సంఘం అధ్యక్షుడు ఎస్ పురుషోత్తం మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉన్నారని, శాస్త్రసాంకేతిక రంగాల్లో కూడా మహిళలు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. ఉపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం, సుజాతాదేవి, సుభద్ర, లలిత, ఆత్మలింగం పాల్గొన్నారు.

బాలికల సంరక్షణపై అవగాహన


వేల్పూరులో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ చేస్తున్న దృశ్యం

తణుకు టౌన్: బాలికల సంరక్షణ, వారి వివాహ వయస్సు కంటే ముందే పెళ్లిళ్లు చేస్తే సంబంధిత బందువులపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తారని వేల్పూరు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుని పంపన ఉషారాణి చెప్పారు. బుధవారం పాఠశాలలో అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కిషోరీ బాలికల సంరక్షణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత, సాంస్కృతిక సమాహారం


బీవీఆర్‌లో జరిగిన నెలవారీ సమాహారంలో గౌరవ పురస్కారం అందుకుంటున్న కరిబండి రామకృష్ణ

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని బీవీఆర్ కళాకేంద్రంలో నెలవారీ సంగీత, నృత్య, సాహితీ, సాంస్కృతిక సమాహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ యోగా కోచ్ కరిబండి రామకృష్ణకు గౌరవ పురస్కారం, నాట్యాచారిణి నండూరి రాధికకు కళారత్న పురస్కారం, మంచానపడి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఓ కళాకారుడుకు రూ 56 వేలు ఆర్థిక సత్కారం చేశారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సభను బీవీఆర్ వ్యవస్థాపకుడు బుద్దాల వెంకట రామారావు నిర్వహించారు. వ్యాఖ్యాతగా సరస్వతుల హనుమంతరావు, అతిధులుగా బీజేపీ నాయకులు ఈతకోట తాతాజీ, ప్రముఖులు యెగ్గిన నాగబాబు, మాకా శ్రీనివాసరావు, ఎన్వీ రమణారావు, కళాకారులు పీటీ వెంకన్న, కోపల్లె శ్రీనివాస్, పుల్లాభొట్ల సూర్యనారాయణమూర్తి, బడుగు చంద్రశేఖర్, పుర ప్రముఖులు, కళాకారులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ఇరగవరం: గ్రామ వలంటీర్ పోస్టులకు ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఎ.శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. కె.ఇల్లిందలపర్రు ఎస్సీ జనరల్-1, అయితంపూడి బీసీ ఎ మహిళ-1, పోస్టులకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు 10వ తరగతి ఉత్తీర్ణులై, సంబంధిత గ్రామ సచి వాలయ పరిధిలో నివసిస్తూ ఉండాలని పేర్కొన్నారు.

సుపరిపాలనను ఆశీర్వదించండి

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ
- పెదతాడేపల్లి గడపగడపకు మన ప్రభుత్వం


పెదతాడేపల్లిలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం రూరల్: అన్ని వర్గాలకు మేలు చేసేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనకు మరోసారి అండగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. బుధవారం రాత్రి మండలంలోని పెదతాడేపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని న్యాయమూర్తులు సైతం పేర్కొన్నారన్నారు. స్కిల్ డవలప్‌మెంట్ స్కామ్ చంద్రబాబు కనుసన్నుల్లోనే జరిగిందని, దీంతో ఆయనను కోర్టు దోషిగా నిర్ధారిస్తూ సెంట్రల్ జైలుకు పంపించిందన్నారు. అరెస్టు నేపథ్యంలో తనను హెలీకాప్టర్‌లో కాకుండా రోడ్డు మార్గాన తీసుకెళ్లాలని చంద్రబాబు పట్టుబట్టారన్నారు. దీంతో ప్రజలు లక్షలాదిగా వస్తారని చంద్రబాబు భావించాడన్నారు. అయితే ప్రజల నుంచి స్పందన లేదన్నారు. మంచి చేయాలనుకునే వారికి భగవంతుడి ఆశీస్సులు ఉంటాయన్నారు. చంద్రబాబు పాలనలో పేదలకు ఒక్క రూపాయి ఒరిగిందేమీ లేదన్నారు. పేదలకు సౌకర్యాలు కల్పిస్తున్న జగన్‌ను కాదని దోచేసిన వాడికి ఓటు వేయగలమా ? అని ప్రశ్నించారు. తొలుత గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతా వెంకట్రావు, ఉప సర్పంచ్ చిట్టూరి కాశీవిశ్వనాథం, ఎమ్పీటీసీలు మార్లపూడి సుబ్బారావు, రెడ్డి సూరిబాబు, సొసైటీ చైర్మన్లు పరిమి తులసీదాస్, వెలిశెట్టి నరేంద్రకుమార్, జడ్డు హరిబాబు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతరావు కృష్ణారావు, మండల సచివాయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల మహిళా అధ్యక్షురాలు నూనె రాధాకుమారి, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, ఎంఈవో పీఎంకే.జ్యోతి, ఏపీఎం జీవీకేడీఎం.లక్ష్మి, పాఠశాల హెచ్ఎం ఎస్‌కే.లాల్ బీబీ, పంచాయతీ ఈవో టి.రవిచంద్ర, హౌసింగ్ ఏఈ వైవి.వెంకట్రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఆర్.శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్, పంచాయతీ ఈవో బి.ఫణికుమార్, వీఆర్వోలు ఆర్.పోతురాజు, కే.మంగరాజు, నాయకులు కారింకి వీర్రాజు, మద్దుకూరి రామావతారం, ఆలపాటి కాశి, పాలకోడేటి సురేష్, వలంటీర్లు పాల్గొన్నారు.

కళ్లద్దాలు అందజేత


గ్రామస్తులకు కళ్లద్దాలు అందజేస్తున్న సర్పంచ్, తదితరులు

పెంటపాడు: ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పెంటపాడు సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డిలు పేర్కొన్నారు. వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక బేసిక్ స్కూల్‌లో 50మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, దేవాబత్తుల నాగమణి, పార్టీ యూత్ అధ్యక్షులు కొవ్వూరి భాస్కరరెడ్డి, పార్టీ నాయకులు నల్లమిల్లి ప్రభాకరరెడ్డి, కొలుపూరి శివకిరణ్, వార్డు సభ్యులు బర్ల జయరాం బాబు, పెంటపాడు వైద్యాధికారిణి వి. మౌనిక, ఎంపీహెచ్‌ఈవో సత్యనారాయణ, పీహెచ్ఎన్ సుజాత, కర్రి వృద్ధికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ చిన్నారులకు పోషకాహారం పంపిణీ


తణుకు సేఫ్‌కేర్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణను సత్కరిస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: హెచ్‌ఐవీ బాధిత చిన్నారులకు ఉచితంగా పోషకాహారం పంపిణీ చేయడం అభినందనీయమని తణుకు సేఫ్ కేర్ సెంటర్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ పుప్పాల రాజరాజేశ్వరి అన్నారు. తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని సేఫ్ కేర్ సెంటర్‌కు వచ్చే చిన్నారులకు దాత, పారిశ్రామికవేత్త మల్లిన రామచంద్రరావు సౌజన్యంతో బుధవారం పోషకాహారాన్ని అందచేశారు.

వైద్యాధికారికి సత్కారం..

ఇటీవల దుబాయిలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ ఇండియా ఎంబసీ ద్వారా స్వదేశానికి తిరిగివచ్చిన ఎవరి ఆదరణకు నోచుకోని మహిళను హైదరాబాద్‌కు వెళ్లి రిసీవ్ చేసుకోవడంతో పాటు వైద్యసేవలందిస్తూ మాచవరం ఆశ్రమంలో చేర్పిన తణుకు సేఫ్‌కేర్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సుంకవల్లి రామకృష్ణను ఆ విభాగ ఉద్యోగుల ఆధ్వర్యంలో జిల్లా ఐసీటీసీ సూపర్‌వైజర్ ఎ.హరనాథ్, షేర్ ఇండియా ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.జగదీష్‌లు ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేఫ్ కేర్ సెంటర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పైపులైన్ పనులకు శంకుస్థాపన

ఉండి: మండలంలోని కోలమూరులో పైపులైన్ విస్తరణ, నూతన ఫిల్టర్ బెడ్ నిర్మాణ పనులకు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ జల్ జీవన్ మిషన్ నిధులు రూ.47 లక్షలతో పైపులైన్ విస్తరణ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అలాగే మరింత సురక్షితమైన తాగు నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో కొత్త ఫిల్టర్ బెడ్ నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నట్లు పీవీఎల్ తెలిపారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.